Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 86 | Sunday 02.03.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 86 | ఆదివారం 02. 03. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

పోసాని, గోరంట్ల మాధవ్‌లపై...

## చట్టబద్ధంగానే చర్యలు

: ఏపీ హోం మంత్రి అనిత



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** పోసాని కృష్ణ మురళీ , మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌లపై చట్టబద్ధంగానే చర్యలు తీసుకుంటున్నామని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఏ స్థాయిలో ఉన్నవారైె నా నోరు కంట్రోల్ పెట్టుకోవాలని సూచించారు. అనంతపురంలో శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సైల పాసింగ్ ఔట్ పరేడ్‌లో పాల్గొన్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం హయాంలో తప్పుచేసిన వారిపై చట్టబద్ధంగానే చర్యలు తీసుకుంటున్నామని, అలా గని తప్పు చేసిన వారిని వదలమని హెచ్చరించారు. పోసాని అరెస్టు మిగతా 2 లో

ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు నిత్యం...

# కృషి చేస్తున్నాం

గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నాకే అర్థం కావడం లేదు: సీఎం చంద్రబాబు

జీడీ నెల్లూరులో ప్రజా వేదిక సభ – పేదల జీవితాల్లో వెలుగు రావాలనేదే తన ఆకాంక్ష అని వెల్లడి

గంగాధర నెల్లూరులో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీ సీఎం చంద్రబాబు చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో ఆయన ప్రసంగించారు. పేదల జీవితాల్లో వెలుగు రావాలనేదే తన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు, ఆ ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నాకే అర్థం కావడం లేదు అని వ్యాఖ్యానించారు. అయితే, ప్రజలు వెంటనే తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి నెల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు నిత్యం కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం నుంచి అందే ప్రతి సేవ కూడా సెల్ ఫోన్ సాయంతో అందించేందుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. డ్రోన్ ద్వారా ఎరువులు, పురుగుమందులతో వ్యవసాయంలో ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నామని... అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ద్వారా పేదల జీవితాల్లో మిగతా 2 లో



రాకపోకలను అడ్డుకునే వారిపై, రోడ్ల దిగ్బంధాలకు పాల్పడే వారిపై...

# కఠిన చర్యలు

ఈ నెల 8 నుంచి మణిపూర్‌లోని అన్ని మార్గాల్లో రాకపోకలు సాగాలి : కేంద్ర హోంమంత్రి



న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రెండు తెగల మధ్య వైరంతో రెండేళ్లుగా అట్టుడుకుతున్న మణిపూర్ లో శాంతి భద్రతల పరిస్థితిపై శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న మణిపూర్‌లో భద్రతా పరిస్థితులపై ఆయన సమీక్ష జరిపారు. మార్చి 8వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాకపోకలను అడ్డుకునే వారిపై, రోడ్ల దిగ్బంధాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మణిపూర్ అంతర్జాతీయ సరిహద్దు వెంట డిజిగ్నేటెడ్ ఎంట్రీ పాయింట్లకు ఇరువైపులా ఫెన్సింగ్ వర్క్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, మాదకద్రవ్యాల బెడదలేని రాష్ట్రంగా మణిపూర్‌ను తీర్చిదిద్దాలని హోంమంత్రి షా ఆదేశించారు. మణిపూర్‌లో డ్రగ్ ట్రేడ్ నెట్‌వర్క్‌ను సమూలంగా నిర్మూలించాలని సూచించారు. నార్త్ అవెన్యూలో మధ్యాహ్నం మిగతా 2 లో

పోసాని కృష్ణమురళికి...

## స్వల్ప అస్వస్థత..

ఆసుపత్రికి తరలించిన జైలు సిబ్బంది



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** అసభ్యకర వ్యాఖ్యలతో జైలుపాలైన నటుడు, వైసీపీ నాయకుడు పోసాని కృష్ణ మురళి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్‌జైలులో ఉన్న పోసాని ఛాతిలో నొప్పిగా ఉందని జైలు సిబ్బందికి తెలుపడంతో ఆయన్ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పోసాని గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని అతడిని పరీక్షించిన వైద్యులు తెలిపారు. ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, 2డీ ఈకో పరీక్ష అవసరమని వైద్యులు వివరించారు. వైసీపీ మిగతా 2 లో

పర్యావరణ పరిరక్షణలో పక్షుల ప్రాముఖ్యతపై...

## అవగాహన పెంచుకోవాలి

: ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ సువర్ణ




మంచిర్యాల అర్బన్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :పర్యావరణ పరిరక్షణలో పక్షుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకోవాలని ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ మిగతా 2 లో

యావత్ దేశం చూపు...

# పిఠాపురం సభపై ఉంది

ఈ నెల 14న పిఠాపురం జనసేన పార్టీ ఆవిర్భావ సభ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జనసేన పార్టీ హైకమాండ్

నేడు జనసేన ఆవిర్భావ సభ కమిటీలతో సమావేశమైన పీఏసీ చైర్మన్ నాదెండ్ల

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** పిఠాపురం వేదికగా ఈ నెల 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జన సైనికుడు, వీరమహిళ తీసుకోవాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ తో దిగ్విజయం సాధించిన అనంతరం జరుగుతున్న తొలి మిగతా 2 లో



గురువైభవోత్సవాల్లో పాల్గొనడం చాలా...

# ఆనందంగా ఉంది

సీమలో వలసలు లేకుండా చూడాలన్నదే లక్ష్యం.. : లోకేష్

కర్నూలు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే తమ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలో మంత్రి పర్యటించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మార్చి 1వ తేదీ శనివారం నుంచి ఆరురోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. 6వ తేదీ శ్రీ రాఘవేంద్ర స్వామి జన్మదిన వేడుకలు జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా మిగతా 2 లో



కేసీఆర్ తిరిగి సీఎం అయితేనే.. తెలంగాణ అవ్వల్...

# దర్జాగా నిలుస్తుంది..

కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఈ రాష్ట్రానికి కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే.. దేశంలో తెలంగాణ అవ్వల్ దర్జాగా నిలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మిగతా 2 లో



# సంపాదకీయం

## అంతులేని ఆన్ లైన్ మోసాలు

2024లో ఆన్‌లైన్ మోసాలు భయానకంగా పెరిగాయి. వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటివాటిని స్కామర్లు దుర్వినియోగం చేస్తూ, నకిలీ ఖాతాలు, హానికరమైన లింకులు, ఏఐ ఆధారిత సాంకేతికతలతో ప్రజలను మోసం చేస్తున్నారు. ఫలితంగా భారీ ఆర్థిక నష్టాలు నమోదవుతున్నాయి. 2024 తొలి భాగంలోనే భారత్‌లో రూ. 11,000 కోట్లకు పైగా నష్టం సంభవించినట్టు అంచనా.రోజు కు 6,000 ఫిర్యాదులు 'నేషనల్ సైబర్ క్రైమ్' పోర్టల్‌లో నమోదవుతుండగా, అంతర్జాతీయంగా ఈ న ష్టం రూ. 85.49 లక్షల కోట్లకు చేరుకుంది. ఏఐ ఆధారిత మోసాల పెరుగుదలతో డీప్‌ఫేక్ టెక్నాలజీ, ఆటోమేటెడ్ ఫిషింగ్ పద్ధతులు వాళ్ల దుర్మార్గాలను మరింత ప్రమాదకరంగా మార్చాయి. సోషల్ మీడి యా వేదికలు స్కామర్లకు ప్రధాన కేంద్రాలుగా మా రాయి.పెట్టుబడి మోసాలు, ఉద్యోగ మోసాలు, డిజిటల్ లోన్ యాప్ మోసాలు వంటివి బలహీన వర్గా లను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. గూగుల్ యాడ్స్, ఫేస్బుక్ మార్కెట్ ప్లేస్ వంటి వేదికలు సైబ ర్ నేరగాళ్లకు అవకాశంగా మారాయి. దీనిని ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం గూగుల్, మెటా వం టి టెక్ దిగ్గజాలతో కలిసి కఠిన చర్యలు చేపడుతున్న ది.'నేషనల్ సైబర్ క్రైమ్' థ్రెట్ అనలిటికల్ యూని ట్ వారు బ్యాంకులు, పోలీసులతో కలిసి ఆర్థిక మోసాలను అరికట్టే ప్రయత్నం చేస్తున్నారు. సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్స్ రిపోర్టింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా 5.75 లక్షలమంది బాధితులకు రూ. 16 బిలియన్ల మేర నష్టపరిహారం అందినట్టు సమాచారం.సైబర్ మోసాల బారినపడకుండా ఉండేం దుకు అనుమానాస్పద లావాదేవీలను ధృవీకరించడం, నకిలీ సందేశాలను క్రాస్‌చెక్ చేయడం, సోష ల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోకూడదనే జా గ్రత్తలు తీసుకోవడం ప్రజలకు అవసరం. మోసానికి గురైతే వెంటనే బ్యాంకులు, పోలీసులకు ఫిర్యాదు చేయాలి. సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రభుత్వ నియంత్రణ, టెక్ సంస్థల చర్యలు, ప్రజల అప్రమత్తత కీలకం అని అందరం గుర్తించాలి.ఇటువంటి మోసాలను వాట్సాప్ నంబర్ ట్రేస్ చేయడం ద్వారా కనిపెట్టవచ్చని పేరు వెల్లడి చేయడానికి ఇష్టపడని ఒక పోలీసు అధికారి వివరించారు. ఆయన గతంలో సీఐడీ సైబర్ క్రైమ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసుగా పని చేశారు.ఇలాంటి కేసుల్లో సంబంధిత సర్వీస్ ప్రొవైడర్‌కు ఒక నోటీసు ఇచ్చి వివరాలను సేకరించవచ్చని చెప్పారు. అయితే, బాధితులు పోగొట్టుకున్న సొమ్ము రూ.50,000 ఉంటే దానిని కనిపెట్టేందుకు పోలీసులకయ్యే ఖర్చు సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుందని చెప్పారు.తోడు, నేరాలు చోటు చేసుకుంటున్న స్థాయిలో సిబ్బంది ఉండరు. దాంతో, తక్కువ మొత్తం ఉన్న కేసుల పై దృష్టి సారించి విచారణ చేసేందుకు జాప్యం జరగడం లేదా అలసత్వం చోటు చేసుకోవడమో జరుగుతుంది" అని వివరించారు.ఈ వెబ్ సైట్లు నిర్వహిస్తున్న వారు ప్రధానంగా నేరం చోటు చేసుకున్న ఊర్లోనో, రాష్ట్రంలోనో ఉండరు. పక్క రాష్ట్రాలు, లేదా కొన్నిసార్లు విదేశాల నుంచి కూడా తమ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉంటారు. వారిని ట్రేస్ చేసిన తర్వాత చివరకు వారు ఎవరో నియమించిన సిబ్బంది అని తేలుతుంది. అసలు నేరస్తులను కనిపెట్టి పట్టుకోవడానికి చాలా సమయం పడుతుంది" అని చెప్పారు.సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమని సూచించారు. ఆన్‌లైన్‌లో అపరిచితులు డబ్బు అడిగినప్పుడు ట్రాన్స్‌ఫర్ చేయకుండా ఉంటే మోసానికి గురికాకుండా ఉండవచ్చని చెప్పారు.ఇటీవల హైదరాబాద్‌లో "మీ కంపెనీ నుంచి డబ్బును దొంగిలించింది నేనే, నాకు సహకరించిన వారిని విడుదల చేస్తే మీ డబ్బును వాపసు చేస్తా" అంటూ హైదరాబాద్ కు చెందిన ఒక సంస్థకు ఒక సైబర్ నేరస్తుడు మెయిల్ పంపారు. భువనేశ్వర్ కేంద్రంగా ఈ నేరం జరిగినట్లు పోలీసులు తెలిపినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి.ఇలాంటి రక రకాల పర్సనల్, బిజినెస్, విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని, వ్యాపార అవకాశాలు కల్పిస్తామని చెబుతూ జరిగే ఫ్రాడ్‌లు వార్తల్లో కనిపిస్తూనే ఉంది.కోవిడ్ లాక్‌డౌన్ తర్వాత టెక్నాలజీ వాడకం పెరిగింది. నిత్యావసర వస్తువుల నుంచి ఇళ్ల కొనుగోలు వరకూ అన్నీ ఆన్ లైన్ ట్రాన్సాక్షన్‌లు జరుగుతున్నాయి. మొబైల్ యాప్స్ వాడకం పెరిగింది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో అందించిన డేటా ప్రకారం భారతదేశంలో 2020లో 50,035 సైబర్ నేరాలు నమోదయ్యాయి. ఇది 2019 కంటే, 12 శాతం ఎక్కువ.టెక్నాలజీ వాడకంతో పాటు మోసాల సంఖ్య కూడా పెరిగిందని ఆంధ్ర యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వి. వల్లీ కుమారి చెప్పారు.సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజీలు లేదా లింక్ పంపించి ఆ లింక్ క్లిక్ చేయమని అడుగుతారు. లింక్ పై క్లిక్ చేసిన తర్వాత రిజిస్టర్ చేయమని అడుగుతుంది. కొన్నిసార్లు లింక్ క్లిక్ చేసిన తర్వాత ఓటీపీ ఎంటర్ చేయమని అడిగి దాని ద్వారా అకౌంట్‌లో డబ్బులను దొంగిలిస్తారని చెప్పారు.మొబైల్ ఎస్‌ఎంఎస్‌ల ద్వారా అపరిచితుల నుంచి వచ్చే లింక్‌లను క్లిక్ చేయకూడదని ప్రొఫెసర్ వల్లీ కుమారి సూచించారు. సాధారణంగా ప్రముఖుల అకౌంట్లను టార్గెట్ చేసి ఇలాంటి పనులకు పాల్పడుతూ ఉంటారని ఆమె చెప్పారు.ఒకామెకు ఒక సంస్థలో ప్రాజెక్ట్ లీడ్‌గా ఉద్యోగం వచ్చిందని చెబుతూ, అందు కోసం నౌకరీ.కామ్ వెబ్ సైటు ద్వారా రిజిస్టర్ చేసుకుని వివరాలను పొందుపరచాలని కోరారు. అయితే, ఈ వెబ్‌సైటులో లాగ్ ఇన్ అయినప్పుడు హెచ్‌టీటీపీఎస్ తో ఉండటంతో ఆ వెబ్ సైట్ నమ్మశక్యమైందేనని ఆమె అనుకున్నారు. కానీ, అందులోంచి వేరే లింక్ క్లిక్ చేసినప్పుడు వెళ్లిన వెబ్ సైటు హెచ్‌టీటీపీఎస్ లేకపోవడంతో, అక్కడ ఆమెను ఓటీపీ అడగడం, ఎంటర్ చేయడంతో అకౌంట్లో డబ్బులన్నీ పోగొట్టుకున్నారు.ఇలాంటి వెబ్ సైట్లు చూసినప్పుడు లో వెబ్‌సైట్ పేరు, యూఆరెల్ బాక్స్‌లో లాక్ సింబల్ తో పాటు హెచ్‌టీటీపీఎస్ అని ఉంటే ఆ వెబ్‌సైట్ వెరిఫై అయిందని అర్థం" అని ప్రొఫెసర్ వల్లీ కుమార్ వివరించారు.ఈ మెయిల్ ద్వారా, వాయిస్ కాల్స్ ద్వారా రక రకాల మోసాలు చోటు చేసుకుంటాయి. ఈ తరహాలో తెలిసిన వారి పేరుతో ఉన్నట్లుగానే డబ్బులు కావాలని అభ్యర్థిస్తూ మెయిల్ పంపిస్తారు. అందులో అర్జెంట్ గా డబ్బు అవసరముంది అని చెబుతూ అకౌంట్ కు డబ్బులు బదిలీ చేయమని అడుగుతారు. నేరుగా అడిగేందుకు మొహమాట పడి ఈ-మెయిల్ పంపారేమో అనుకుని చాలా మంది డబ్బు ట్రాన్స్ఫర్ చేస్తూ ఉంటారు. ఇందులో వారి పరిచితుల పేర్లతోనే ఈ మెయిల్ పంపిస్తూ ఉంటారు. ఆ ఈ మెయిల్ ను జాగ్రత్తగా గమనిస్తే ఒక అక్షరం, లేదా ఒక సింబల్ తేడా ఉంటుంది.ఈ-మెయిల్ ద్వారా డబ్బు పంపమని ఎవరు అడిగినా సదరు వ్యక్తులను అడిగి తెలుసుకోవడం ముఖ్యమని వల్లీ కుమారి సూచించారు.వాయిస్ కాల్ ద్వారా పెన్షన్ ప్లాన్, ఇన్సూరెన్సు, లాటరీలు, లేదా రిసార్ట్ లో ఫ్రీస్టే వచ్చిందని చెబుతూ పరిచయం లేని వారు కాల్ చేస్తారు. మీకొక ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ పంపించండి అని అడుగుతారు. నిజంగానే డబ్బులు వచ్చాయేమో అనుకుని ఆ ఓటీపీ పంపగానే వాళ్ళ అకౌంట్లలో డబ్బును తీసేస్తారు. ఆ వెంటనే మొబైల్ సిమ్ ను కూడా మార్చేస్తారని వల్లీ చెప్పారు.ఏ పరిష్కారమూ ఫూల్ ప్రూఫ్ అని చెప్పలేమని అంటూ, మాల్ వేర్స్ నుంచి తప్పించుకోవడానికి మొబైల్స్, ల్యాప్‌టాప్స్‌లో యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్ ఉండటం మంచిదని వల్లీ కుమారి చెప్పారు.ఆన్‌లైన్ మోసాల నుంచి తప్పించుకోవాలంటే ఓటీపీలు షేర్ చేయకుండా ఉండటం, అపరిచితులు పంపిన క్యూఆర్ కోడ్‌లు స్కాన్ చేయకుండా ఉండటం, యుపీఐ షేర్ చేయకుండా ఉండటం లాంటివి చేయాలని పోలీస్ అధికారి సూచించారు.అత్యాశ కూడా మోసాలకు దారి తీస్తుందని, అకస్మాత్తుగా వచ్చే డబ్బు కోసం ఆశ పడకుండా ఉండటం ముఖ్యమని అన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు నిత్యం...

మార్పులు తీసుకువస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. సంపద ఎలా సృష్టించాలనే దానిపై నిత్యం ఆలోచిస్తున్నామని అన్నారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 మాసాల్లోనే 12.9 శాతం వృద్ధి రేటు నమోదు చేశాం. కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కలిసి చేసే పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. ఇక, నాగరిక ప్రపంచంలో పారిశుద్ధ్యం చాలా అవసరం అని అన్నారు. గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ పరిస్థితులు మెరుగుపరుస్తున్నామని... మరో రెండు నెలల్లో రహదారులపై గుంతలు పూడ్చడం పూర్తవుతుందని చెప్పారు.

**గంగాధర నెల్లూరులో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు :**

ఇవాళ (మార్చి 1) ఏపీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. మధ్యాహ్నం 12 గంటలకే 87.96 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయింది. రూ.2,397 కోట్ల మేర లబ్ధిదారులకు పెన్షన్ సొమ్ము పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందిస్తున్నారు. జియో ట్యాగ్ విధానం ద్వారా పెన్షన్ పంపిణీని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ, ఎ స్సీ కాలనీలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేశారు. లబ్ధిదారుల కుటుంబ బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఓ కల్లు గీత కార్మికుడి కుటుంబ పరిస్థితి చూసి చలించిపోయిన సీఎం చంద్రబాబు... అతడి ఇద్దరు మనవరాళ్లకు రూ.2 లక్షల చొప్పున ఫిక్స్ డ్ డిపాజిట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ ఇద్దరు ఆడపిల్లలను వెల్ఫేర్ స్కూల్లో చేర్చాలని, ఆ కల్లు గీత కార్మికుడి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. వాత్సల్య పథకం కింద ఒక్కొక్కరికి ప్రతి నెలా రూ.4 వేలు చొప్పున ఇద్దరు ఆడపిల్లలకు మొత్తం రూ.8 వేలు... 18 సంవత్సరాలు నిండే వరకు వారికి అందించేలా ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనలో భాగంగా, గంగాధర నెల్లూరులో స్థానికులను పలకరించిన చంద్రబాబు వారితో సెల్ఫీ దిగారు.

# పర్యావరణ పరిరక్షణలో పక్షుల ప్రాముఖ్యతపై...

డాక్టర్ సువర్ణ అన్నారు. మంచిర్యాలలోని కలెక్టర్ కార్యాలయంలో బర్డ్స్ ఫెస్టివల్‌పై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. అటవీ శాఖ, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ , నేచర్ కన్జర్వేషన్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎఫ్ డాక్టర్ సువర్ణ మాట్లాడుతూ పక్షులు ఎంతో జీవవైవిధ్యంతో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మానవాళికి మేలు చేస్తున్నాయన్నారు. పక్షుల సంరక్షణకు, వాటిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడానికి ఇలాంటి బర్డ్స్ ఫెస్టివల్ వర్క్‌షాప్‌లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పక్షుల సంరక్షణ ఒక హాబీగా చేసుకోవాలని, ఇందుకోసం కార్పొరేట్ కంపెనీలు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. పర్యావరణంలో పక్షుల శబ్దాలను పరిశీలిస్తూ వాటి గురించి నిపుణుల సహాయంతో తెలియని విషయాలు తెలుసుకోవా లన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో కాకులు చాలా వరకు అంతరించిపోయాయని, కాకి కనపడితే ఒక ఆశ్చర్యంగా చూసే రోజులు వచ్చాయని పేర్కొన్నారు. రాష్ట్ర పక్షి అయిన పాలపిట్టను దసరా పర్వదినాల్లో బంధించి చూడటం నేరమని, దానిని సహజ సిద్ధంగానే చూడాలని సూచించారు. సంక్రాంతి పండుగ సమయంలో పతంగుల కోసం వాడే మాంజా దారం వలన ఎన్నో పక్షులు చనిపోతున్నా యని, ఇలాంటి చర్యలు మానుకోవాలని కోరారు. కొన్ని రకాల పక్షులు వేటగాళ్ల బారిన పడి అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ లో సంచరించే వివిధ రకాల పక్షులతో కూడిన బ్రోచర్ ను విడుదల చేశారు. వర్క్‌షాప్‌లో దేశం లోని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న పక్షుల వివరాలను, వాటి జీవన విధానం, పర్యావరణంలో వాటి పాత్రపై పక్షుల పై పరిశోధనలు చేస్తున్న పలువురు ప్రముఖులు వివరించారు. ఈ కార్యక్రమంలో కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం, సీసీ ఎఫ్ శరవణన్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల అటవీ శాఖ అధికారులు శివ ఆశిష్ సింగ్, నీరజ్ కుమార్, మంచిర్యాల ఎఫ్‌డీవో సర్వేశ్వర్ రావు, వరల్డ్ వైల్డ్ లైఫ్ అధికారులు ఫరిదా తంపాల్, బండి రాజశేఖర్, స్వచ్ఛంద సంస్థల ప్రముఖులు పాల్గొన్నారు.

# యావత్ దేశం చూపు...

ఆవిర్భావ సభ కావడంతో యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉందని, సభను జయప్రదం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. హెూలీ పండగ నాడు నిర్వహిస్తోన్న ఈ సభను పండగ వాతావరణంలో జరుపుకొందామని చెప్పారు. సభ జరిగిన తీరు చూసిన ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు జనసేనే అనుకునేట్టుగా మనందరం కలిసి పని చేద్దామని అన్నారు. సభ నిర్వహణ కోసం వేసిన 14 కమిటీలు... సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని, ప్రతి కమిటీ మరో కమిటీతో సమన్వయం చేసుకుంటూ సభను జయప్రదం చేయాలని సూచించారు. ఈ నెల 8వ తేదీన కాకినాడలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆవిర్భావ సభ నిర్వహణ కోసం నియమించిన కమిటీలతో నాదెండ్ల మనోహర్ నేడు కాకినాడలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు 2014లో జనసేన పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపించినప్పుడు నుంచి ఎన్నో కష్టనష్టాలు, అటుపోటులను తట్టుకొని పార్టీని తన సొంత రెక్కల కష్టంతో ముందుకు నడిపారు. ఇన్నేళ్ల పార్టీ ప్రస్థానంలో ఏనాడూ కూడా రాజకీయ లబ్ధి కోసం ఆయన పని చేయలేదు. మానవత్వం, నిజాయతీతో కూడిన విలువైన ప్రయాణం మాత్రమే చేశారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కాని విధంగా వంద శాతం స్ట్రైక్ రేట్ తో ఈ రోజు మనం విజయం సాధించాం. పోటీ చేసిన 21 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలను గెలుచుకున్నాం" అని వివరించారు.

**రాష్ట్ర రాజకీయాల్లో అదే టర్నింగ్ పాయింట్**

పొత్తు నిలబెట్టడానికి ఆయన ఎన్నో త్యాగాలు చేశారు. బీజేపీ కోసం తన సీట్లను త్యాగం చేశారు. చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్ట్ ను నిరసిస్తూ పరామర్శించడానికి వస్తుంటే ఆయన విమానం టేకాఫ్ కాకుండా చేశారు. రోడ్డు మార్గంలో వస్తే బోర్డర్ లో పోలీసులు అడ్డుకున్నారు. జోరు వానలో జన సైనికులు, వీర మహిళలు ఆయనకు ఎంత అండగా నిలబడ్డారో ఆనాడు మనం చూశాం. రాష్ట్ర రాజకీయాల్లో అదే టర్నింగ్ పాయింట్. అది ఎవరూ మరిచిపోకూడదు. చంద్రబాబు గారిని పరామర్శించిన అనంతరం పొత్తుపై ప్రకటన చేశారు. బీజేపీని ఒప్పించి కూటమి కట్టడానికి కారకుడయ్యారు. ఆయన ఎటువంటి నిర్ణయం తీసుకున్నా మనందరం ఆయన వెనుక నడవాలి.

**ఎవరికి ఎప్పుడు ఏం చేయాలో ఆయనకు తెలుసు**

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇగోలు పక్కన పెట్టి మనందరం కలిసి పనిచేయాలి. చిన్న చిన్న అభిప్రాయభేదాలు ఉంటే మనం మాట్లాడుకుంటే సమసిపోతాయి. కూటమిలో ఉన్న మూడు పార్టీలు సమానమే. ఒకరు ఎక్కువ... ఇంకొకరు తక్కువ కాదు. అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే ఇంతటి ఘన విజయం సాధ్యమైంది. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలని అసెంబ్లీ సాక్షిగా పవన్ కళ్యాణ్ గారు మాట్లాడారు. ఆయన తన భవిష్యత్తు గురించి ఆలోచించకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు. రాజకీయంగా మనందరికీ ఆకాంక్షలు ఉంటాయి. చిన్న చిన్న పదవులు ఆశిస్తాం. అధ్యక్షులు దృష్టిలో అన్ని ఉన్నాయి. ఎవరికి ఎప్పుడు ఏం చేయాలో ఆయనకు బాగా తెలుసు.

# పోసాని, గోరంట్ల మాధవ్‌లపై...

ఆమె ప్రస్తావిస్తూ బూతుల స్క్రిప్ట్ పంపింది సజ్జల రామకృష్ణానైనా, అనుభవిస్తోంది పోసానే కదాని అన్నారు. పోసానిపై జాలిపడే వ్యక్తుల్ని ఒక్కరినైనా చూపండి తెలిపారు. రాజ్యాంగం వాక్ స్వాతంత్ర్యం ఇచ్చిందే గానీ నోరు పారేసుకోమని చెప్పలేదని అన్నారు . ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం లేదని స్పష్టం చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో తప్పులు ఎవరు చేసినా శిక్ష ఒకేలా ఉంటుందని అన్నారు. పోసాని చేసిన వ్యాఖ్యలు నిరక్షరాస్యుడు కూడా చేయడని అన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ అమలు చేస్తే ఒక్క వైసీపీ నేత కూడా రోడ్డు మీద తిరగరని పేర్కొన్నారు.

# పోసాని కృష్ణమురళికి...

అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ అధ్యక్షుడు, చంద్రబాబునాయుడితో పాటు నారా లోకేష్, జనసేన అధినేత, పవన్ కల్యాణ్‌పై పోసాని బహిరంగంగా నానా దుర్భాషాలాడారు. జనసేన కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి గత ఐదురోజుల క్రితం హైదరాబాద్‌లో పోసానిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరిచారు. ఇరువాదనలు విన్న జడ్జి పోసాని మురళికృష్ణకు 14 రోజుల పాటు రిమాండ్ విధించగా రాజంపేట సబ్‌జైలుకు తరలించారు .

# రాకపోకలను అడ్డుకునే వారిపై...


11 గంటలకు జరిగిన ఈ కీలక సమావేశంలో మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలిటరీ అధికారులు పాల్గొన్నారు. కాగా మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన అనంతరం అక్కడి పరిస్థితులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరగడం ఇదే మొదటిసారి. 2023 మే నెలలో మణిపూర్‌లోని మైతీ, కుకీ తెగల మధ్య తలెత్తిన వైరం తీవ్ర హింసాకాండకు దారితీసింది. ఈ హింసాత్మక ఘటనల్లో సుమారు 200 మంది ప్రాణాలు కోల్పోయారు. వేల మంది నిరాశ్రయులయ్యారు. ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ ఇటీవల రాజీనామా చేయడంతో ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. శాంతిని నెలకొల్పే చర్యల్లో భాగంగా ప్రజలు తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను వారం రోజుల్లోగా అప్పగించాలని మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ఇటీవల విజ్ఞప్తి చేశారు. దాంతో వారం రోజుల వ్యవధిలో 300కు పైగా ఆయుధాలను ప్రజలు అప్పగించినట్టు సమాచారం.

# కేసీఆర్ తిరిగి సీఎం అయితేనే..

చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఏనాటికైనా ఎట్టి పనికైనా, మట్టిపనికైనా మనోడే ఉండాలి. తెలంగాణ మీద కేసీఆర్‌కున్న ప్రేమలో ఒక్క శాతం కూడా కాంగ్రెస్, బిజెపి నాయకులకు ఉండదు. ఎన్నటికైనా ఈ రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర ప్రయోజనాలకు శ్రీరామరక్ష కచ్చితంగా కేసీఆర్ నాయకత్వం తప్ప కాంగ్రెస్, బీజేపోతోని ఎన్నటికీ కాదు. మీరు ఇది యాది పెట్టుకోవాలి. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా రాష్ట్రానికి వచ్చింది గుండు సున్నా అంటే.. కచ్చితంగా అక్కడ కొట్లాడేటోడు లేకపోవడం. కేసీఆర్ దళం, బలం, గళం లేకపోవడమే దానికి కారణం. మనోళ్లను ఓడగొట్టి.. వేరే వాళ్ల దగ్గర దరఖాస్తు పెట్టుకునే దౌర్భాగ్యం మనకెందుకు..? అదే మనోడు ఉంటే బరాబర్ అడుగుతాం అని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికైనా.. పార్లమెంట్ ఎన్నికైనా.. ఎగరాల్సింది గులాబీ జెండానే.. అప్పుడే తెలంగాణ నిలుస్తుంది. గెలుస్తుంది. రేపటి రోజున కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అవ్వల్ దర్జాగా నిలుస్తుంది. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఆడబిడ్డలు ప్రజలు బుద్ధి చెప్పాలి. రాబోయే ఉప ఎన్నికల్లో గెలిచి కార్తీక్ రెడ్డి కచ్చితంగా అసెంబ్లీకి వస్తాడని కేటీఆర్ చెప్పారు.

# గురువైభవోత్సవాల్లో పాల్గొనడం చాలా...













హాజరయ్యారు. శ్రీ రాఘవేంద్ర స్వామి పీఠాన్ని అధిష్టించిన పరమ పవిత్ర రోజును పురస్కరించుకుని మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థుల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 404వ పాదుకా పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే దేవుడు శ్రీ రాఘవేంద్రస్వామి. రాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలన్నారు. ఇందుకోసం అహర్నిశలు కృషిచేస్తామన్నారు. రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే తమ లక్ష్యమన్నారు. వర్షాలు బాగా కురవాలని కోరుకుంటు న్నానన్నారు. దేవుని ఆశీస్సులు తమకు ఉండాలన్నారు. పట్టాభిషేక మహోత్సవం అనంతరం మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు వారు మంత్రి లోకేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా మాంచాలమ్మ అమ్మవారిని దర్శించుకుని మంత్రి నారా లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందారు.

**రథోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్.. :**

పట్టాభిషేక మహోత్సవం అనంతరం ఆలయంలో నిర్వహించిన రథోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మంగళ వాయిద్యాలు, అశేష భక్త జనసందోహం మధ్య రథాన్ని లాగారు. శ్రీ రాఘవేంద్రస్వామి నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, మంత్రాలయం టీడీపీ ఇంఛార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రిని కలిసిన ....

# శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి






శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 01: శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో శ్రీకాళ హస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పర్యటనలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీకాళహస్తి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను శ్రీకాళహస్తి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్ది భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీగా రూపొందించిన ప్రణాళికల పట్ల ప్రజలు, భక్తులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు సీఎం ఆఫీస్ దృష్టికి వచ్చిందని, ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కృషిని ముఖ్యమంత్రి అభినందించారు. భక్తులకు ఉచిత ప్రసాదం, మహిళలకు సారే, స్థానికులకు ఉచిత దర్శనం వంటి వినూత్న నిర్ణయాలు ఆకట్టుకున్నట్లు తెలిపారు. ఈ శివరాత్రి బ్రహ్మోత్సవాలను రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో విశేషంగా చర్చించే విధంగా చర్యలు చేపట్టినందుకు సీఎం ప్రశంసించారు. రాష్ట్ర మంత్రివర్గ సభ్యులతో పాటు కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను స్వయంగా కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తపనను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కొనియాడారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ముఖ్యమంత్రి స్వయంగా బ్రహ్మోత్స వాలకు హాజరు కాలేకపోయినప్పటికీ, భవిష్యత్తులో తప్పక హాజరవుతానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించి శ్రీకాళహస్తి మహత్యాన్ని దేశానికి చాటినందుకు సీఎం ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

### శ్రీకాళహస్తిలో అంగరంగ వైభవంగా ...

## స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మర్చి 01:(శ్రీకాళహస్తి దక్షిణ కాశీగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయంలో మహాశివరాత్రి



బ్రహ్మోత్సవాల భాగంగా శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం నిర్వహించారు . ఆలయ అలంకార మండపం వద్ద సోమ స్కంద మూర్తి జ్ఞాన ప్రసునాంబ ఉత్సవమూర్తులను సుందరంగా వివిధ రకాల పుష్పాలతో అలంకరించి బయలుదేరి వాహనంపై



స్వామివారిని సింహ వాహనంపై కొలువు తీర్చి బాధ్యతలతో మేలు తాళాలతో పెళ్లి మండపం మనకి ఊరేగింపుగా తీసుకుని వచ్చి స్వామి అమ్మ వారిని కలస్థాపన పుణ్యా వచనము కలశానికి పుష్పాలతో పూజలు చేసి హోమగుండంలో హోమం వేసి పూర్ణాహుతి సమర్పించారు.మంగళ వాయిద్యాలతో మేలు తాళాలతో మాంగళ్యధారణ స్వామి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు,దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు,బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనం ద్దంపతులు, ఆలయ అధికారులు, భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### క్రికెట్ టోర్నీని ప్రారంభించిన.....

## ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి01 : శాంతిపురం మండలం గుండు శెట్టిపల్లి గ్రామం వద్ద షార్ట్ పిచ్ క్రికెట్ టోర్నమెంట్ 2కే25 ను శనివారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం రాష్ట్ర నాయకులు డా. సురేష్ బాబు,కన్నన్,మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాధ్, నియో జకవర్గ ఐ టీ. డీ.పి.అధ్యక్షులు,క్లస్టర్ ఇంచా ర్జిచంద్ర,ఆర్.ఎస్.మణి, రాజేంద్ర, కెనమామానపల్లి శివ,మరియు తెలుగు దేశం స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

### పీలేరు ప్రభుత్వ ఖాజి సయ్యద్ నవాజుద్దీన్





పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి01: అన్నమయ్య జిల్లా పీలేరు లొ శనివారం ఆకాశం లో నెలవంక కన్పించిదని,ఆదివారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ముస్లిం సోదరులు ఉండవచ్చునని పీలేరు ప్రభుత్వ ఖాజీ సయ్యద్ నవాజుద్దీన్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.ఆదివారం తెల్లవారుజామున 5.10 నిమిషాలకు సహేరి సమయం ముగుస్తుందని,సాయంత్రం 6.27 నిమిషాలకు ఇఫ్తార్ సమయం ముగుస్తుందని ముస్లింలు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని,ప్రతి ఒక్కరూ ఉపవాసాలు ఉండి అల్లా కరుణ క టక్షాలను పొందాలని ఆయన కోరారు.

### వాళ్ళిద్దరి నడకలు గంగాధర నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధి వైపే..

# గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో మార్పు మొదలైంది.

### చంద్రబాబు పర్యటన సూపర్ సక్సెస్... ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్





ఎస్ ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 01: అవును వాళ్ళిద్దరి నడకలు కలిశాయి ఆ నడకలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధి వైపే లక్ష్యంగా ముందడుగు వేశారు ఇక గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మార్పు మొదలైంది... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో పెన్షన్ల పంపిణీ చేయడం జరిగింది అలాగే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఆరు మండలాల గ్రామ కమిటీ కన్వీనర్లు టిడిపి సీనియర్ నాయకులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ లో ఎమ్మెల్యేలు ఎవరు గెలవలేదు 2024లో యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ గెలవడం లో కార్యకర్తలు కృషి ఎంతో ఉంది కార్యకర్తలను ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అండగా ఉంటారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు... అందరూ సమన్వయంగా కలిసిమెలిసి పనిచేసుకోవాలి అలాగే వైసిపి పార్టీ నుంచి ఎవరైనా వచ్చి తెలుగుదేశం పార్టీలో ఇబ్బంది పెడితే ఎంతటి వారైనా ఉపేక్షించను అని చంద్రబాబు నాయుడు ఘాటుగా తెలిపారు అలాగే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో అభివృద్ధికి ఏమి కావాలన్నా ఇస్తానని హామీ ఇచ్చారు త్వరలో 2000 ఎకరాలతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తాం




అని చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్. రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి చిట్టి బాబు నాయుడు, మాజీ జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు బోడపాటి లోకనాథ నాయుడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య బాలాజీ నాయుడు భాస్కర్ నాయుడు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయచంద్ర నాయుడు సాఫ్ట్వేర్ బాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో షార్ "స్పేస్ ఆన్ వీల్స్" ఎగ్జిబిషన్


### విద్యార్థులలో ఉత్సుకత పెంచేందుకు రాకెట్లు, ఉపగ్రహాల నమూనాల ప్రదర్శన



శ్రీసిటీ,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 01: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించు కుని, ఇస్రోకు సంబంధించిన సమాచారం అందించడంతో పాటు అంతరిక్ష సాంకేతి కతపై విద్యార్థుల ఉత్సుకతను పెంచేందు కు శ్రీసిటీ శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (ఎస్‌డిఎస్‌సి) షార్ ఆధ్వర్యం లో శ్రీసిటీలో "స్పేస్ ఆన్ వీల్స్" మొబైల్ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. శుక్ర, శని వారాలలో సాగిన రెండు రోజుల ప్రదర్శన లో స్థానిక విశ్వవిద్యాలయం, అకార్డ్ స్కూల్, చిన్మయ విద్యాలయ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో భారతదేశపు మొట్టమొదటి ఉపగ్రహ ప్రయోగ వాహనం నుండి తాజా పురోగతి వరకు వివిధ ప్రయోగాలు,లాంచ్ ప్యాడ్‌లు, చంద్రయాన్-1,మంగళయాన్,రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్‌లు,ఇండియన్ రీజనల్ సెన్సింగ్ అప్లికేషన్‌లు,శాటిలైట్ కమ్యూని కేషన్ టెక్నాలజీలకు సంబంధించిన ఆక ర్షణీయ నమూనాలను ప్రదర్శించారు. ఈ నమూనాలను వీక్షించి, వాటి వివరాలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు మంచి అనుభూతిని, విజ్ఞానాన్ని పొందారు. సంక్లిష్టమైన అంతరిక్ష సాంకేతికతను వివరించడంతో పాటు సైన్స్, సాంకేతికత పట్ల ఆసక్తిని పెంచే రీతిలో విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించిన షార్ డైరెక్టర్ రాజరాజన్ కు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.షార్ అధికారి కిరణ్ నేతృత్వం లోని ఒక బృందం, ఇస్రో కు సంబందించిన వివిధ ప్రయోగాలను ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు వివరించారు. అంతరిక్ష సాంకేతికతలో పరిశోధనలు, కెరీర్ అవకా శాల పట్ల యువకులను ప్రేరేపించడం ఈ కార్యక్రమం లక్ష్యంగా వారు తెలిపారు.

# శివ భక్తుల సేవలో తరించిన 300 రోవర్లు, రేంజర్లు

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మర్చి 01: శ్రీకాళహస్తిలో వాయులింగేశ్వరుని సన్నిధిలో జరుగుతున్న మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కి చెందిన 300 మంది రోవర్లు,రేంజర్లు సేవలందిం చారు. శివరాత్రి రోజున ఆలయానికి విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులను క్యూలైన్లను క్రమబద్ధికరిం చారు. అలాగే మంచినీరు, మజ్జిక, బిస్కెట్లు, చిన్నపిల్లలకు పాలు వంటివి పంపిణీ చేశారు. ఆలయానికి వచ్చిన వికలాంగులకు సహాయంగా వెళ్లి, దర్శనం చేయించారు. ఆలయంలో తప్పిపోయిన చిన్నపిల్లలను వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు తమ వంతుగా సహాయ పడ్డారు. రథోత్సవం, తెప్పోత్సవాలు, కళ్యానోత్సవాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లలో పోలీసులకు తోడ్పాటును అందించారు. శ్రీకాళహస్తిలోని మహిళా డిగ్రీ కళాశాల, కడపకు చెందిన శ్రీహరి డిగ్రీ కళాశాల, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన 300 మంది రోవర్ లీడర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలందించారు. వీరి సేవల పట్ల దేవస్థానం ఉన్నతాధికారులు, జిల్లా పోలీసు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమం జిల్లా కార్యాలయ



కమీషనర్ టి. రమేష్ బాబు ఆధ్వర్యంలో యూత్ చైర్మన్ అజారుద్దీన్, రేంజర్ లీడర్ ఎంవీ జ్యోతిర్మయి, రోవర్ లీడర్లు కె. ఆంజనేయులు, స్కౌట్ మాస్టర్లు మహేంద్ర, సుబ్రహ్మణ్యం, విద్యాసాగర్, ధనుష్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

### జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసిడీఎస్ ఆధ్వర్యంలో...

## ఘనంగా భేటీ బచావో.. భేటీ పడావో




వరదయ్యపాలెం ,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 01: వరదయ్యపాలెం గోవర్ధన పురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా భేటీ బచావో. భేటీ పడావొ.ఈ కార్యక్రమంలో. భాగంగా బాలికలచే సైకిల్ ర్యాలీ.. మొక్కల నాటే కార్యక్రమం ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన పై అవగహన కల్పించారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని బాలికల చదువు ఇంటికి వెలుగు అని, దేశ ఆర్థిక ప్రగతికి పట్టు గొమ్మలు అని అన్నారు.. ప్రతి ఇల్లు ఆనందంగ అభివృద్ధి చెందాలంటే బాలికలు విద్యావంతులుగా ఎదగాలని అపుడే ఆ కుటుంబంతో పాటు గ్రామం దేశం అభివృద్ధి చెందుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ బజావతీ అన్నారు. ఐసీడీ ఎస్ సూపర్ వైజర్ శిల్పా ఉపాద్యాయులు హరనాథ్ ముద్దుకృష్ణ అంగన్ వాడి కార్యకర్త పాల్గొన్నారు.

## కార్యకర్తల ఆత్మీయ సమావేశం

### పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 01: శనివారం రోజు గంగాధర నెల్లూరు నియోజకవర్గం నందు పెన్షన్ పంపిణీ కార్యక్రమం, ప్రజా వేదిక, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నందు పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి యం థామస్

### ఏపీ సీఎం చేతుల మీదుగా నాగరాజు కుటుంబానికి ఇల్లు బహుకరించిన ...

## సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్



వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 01: వెదురు కుప్పం మండలం మొండి వెంగనపల్లి పంచాయతీ నెమలగుంట గ్రామంలో ఉన్న నాగరాజు కుటుంబానికి ఇల్లు బహుకరించిన సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఇంటిని బహుకరించడం జరిగింది..

### యంగ్ ఎంప్లాయి స్ ....

## సోషల్ సర్వీసెస్ డ్రమ్స్ వితరణ



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 01: శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్ పి బి ఎస్ బాయ్స్ పాఠశాలలో నేషనల్ క్యారెట్ క్రాప్స్ ఎన్ సిసి విద్యార్థిని విద్యార్థులకు డ్రమ్స్ అతిథులు విచ్చేయున్నప్పుడు మ్రోగించే డ్రమ్స్ శనివారం వితరణ చేశారు. ఈ సంద ర్భంగా సంస్థ కోశాధికారి నారాయణ మాట్లాడుతూ యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ శ్రీకాళహస్తి పట్టణం,పరిసర ప్రాం తాలలో విద్యా,వైద్యం,ఇతర మౌలిక వస తుల కల్పనలో ఎస్ సంస్థ ముందంజలో ఉంటుందని దీనిలో భాగంగా పాఠశాల ఎన్ సిసి మాస్టర్ వెంకట ముని,పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు రాజేశ్వరి అభ్యర్థన మేరకు అదేవిధంగా మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలను పురస్కరించుకొని ఎన్ సిసి విద్యార్థులు దేవస్థానం నందు చేసిన సేవలను గుర్తించి వీరికి ఈ డ్రమ్స్ ను అందించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అభిలాష్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవాలని ఉన్నత స్థానాలకు వెళ్లాలని, మీరు కూడా మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ సభ్యులు ముఖేష్, చంద్రకాంత్, ప్రదీప్ కుమార్ ఉపాధ్యా యులు, పీడీలు శ్రీనివాసులు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమం

వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 01: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి గ్రామంలో ఈరోజు వయోవృద్ధు ల పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి రామకృష్ణారెడ్డి స్థానిక టిడిపి నాయకులు స్థానిక సర్పంచ్ సెక్రటరీ సచివాలయ సిబ్బంది మరియు పెన్షన్ దారులు పాల్గొన్నారు.



### ఎన్టీఆర్ భరోసా....
## సామాజిక పెన్షన్ కార్యక్రమం



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 01: కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేటలో శనివారం ఉదయం 7:00 నుండి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ కార్యక్రమంలో 14,15వ వార్డ్ లో గత నెలలో పెన్షన్ తీసుకొంటున్న గణేష్ మరణించడంతో, వారి యొక్క భార్య శివమ్మ కు పెన్షన్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది జయరాం రెడ్డి ,అమర్నాథ్ రెడ్డి,మరియు కొత్త పేట ఇంచార్జి అప్పు ,15 వ వార్డ్ అభ్యర్థి వి.జయలక్ష్మి,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మునెప్ప, మగి, పాల్గొన్నారు.

## డాక్టరేట్ పూర్తిచేసిన మౌనిక
### వెల్లువెత్తిన అభినందనలు



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 01: అత్యున్నత చదువు ఎంబి బి ఎస్ చదివి డాక్టరేట్ పొందిన మౌనికను పలువురు అభినందించారు. కడప ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసించిన మౌనిక కుప్పం మున్సిపల్ పరిధిలోని నేతాజీ రోడ్ లో నివాసం ఉంటున్న రాజా దంపతులకు కుమార్తె. మౌనిక చిన్నతనం నుండే విద్యాభ్యాసం పట్ల మొగ్గుచూపి ఉత్తమ విద్యార్థిగా ఎదిగారని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థి ఒక అత్యున్నత విద్యాభ్యాసం పూర్తి చేసిన సందర్భంగా కుప్పంలో కుటుంబ సభ్యులు, బంధువులు అభినందనలు తెలిపారు.

### కొలమాసనపల్లి-2 ...
## టీడీపీ ఎంపీటీసీ రాజీనామా..



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 01: గత స్థానిక ఎన్నికల్లో టీడీపీ చేతులెత్తేసినా ఒంటరిగా పోరాడి గెలిచిన లక్ష్మీ నారాయణ..పలు మార్లు వైసీపీ ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై నిరసన గళం..కూటమి అధికారంలోకి రాగానే రాజీనామా.. పట్టించుకోకపోవడంతోనే..?రాజీనామాపై పలు రకాల ఊహాగానాలు..

## దేశంలోనే అతి పిన్న వయస్కురాలైన...
## ఐఏఎస్ అధికారిణి ఆమె!

హర్యానా, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 01: హర్యానాలోని మహేంద్రగఢ్ జిల్లాకు చెందిన దివ్య తన్వర్ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది.బి ఎస్ సి డిగ్రీ పూర్తి చేసిన వెంటనే యూపీఎస్సీ సివిల్స్‌పై దృష్టి పెట్టింది. గురువుల ప్రోత్సాహంతో కోచింగ్ తీసుకుంది. 21 ఏళ్ళకి తన తొలి ప్రయత్నంలో 438వ ర్యాంకు సాధించి ఐపీఎస్ అయ్యింది. 22 ఏళ్లకి రెండోసారి ఆల్ ఇండియా 105వ ర్యాంకు కొట్టి ఐఏఎస్ అధికారిణి అయ్యింది. దేశంలోనే అతి పిన్న వయస్కురాలైన ఐఏఎస్ అధికారిణిగా అందరి దృష్టిని ఆకర్షించింది.



### చెక్కునత్తంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ...
## తెలుగుయువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మణి





కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 01: కుప్పం మండలం చెక్కునత్తం పంచా యతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్య క్రమాన్ని చేపట్టారు.తెలుగుయువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మణి అధికారులను వెంటబెట్టుకుని లబ్ధి దారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఎన్నికల సమయం లో హామీ ఇచ్చి న విధంగానే కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే పెన్షన్ పెంచి ప్రతినెల 1వ తేదీన ఇంటింటికీ పెన్షన్ అందిస్తున్నట్లు మణి తెలియజేశారు.

## కుప్పం కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లో యధావిధిగా....
## మోర్టగేజ్ లోన్, గోల్డ్ లోన్, హౌసింగ్ లోన్స్ ఇవ్వడం
## జరుగుతుందన బ్యాంక్ మేనేజర్ శివకృష్ణ

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 01:
కుప్పం కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు 1924 లో స్థాపించబడింది 17.10.2024 కి కుప్పం టౌన్ బ్యాంక్ కి 100 సంవత్సరాలు పూర్తి అయింది కానీ కొన్ని కారణలా వాళ్ళ వార్షికోత్సవం జరుపుకోలేదు. దానికి కారణం 2014 నుండి కుప్పం టౌన్ బ్యాంక్ కు రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా వారు కొన్ని ఆంక్షలు విధించారు (%SUPERVISORY ACTION FRAME WORK%) దానివల్ల బ్యాంకు లో లోన్స్ ఇవ్వకుండా ఆపడం, షేర్ హెూల్డర్స్ కి డివిడెండ్ ఇవ్వకుండా ఆపడం, స్టేట్ బ్యాంక్ లో ఇస్తున్న వడ్డీ ప్రకారం కుప్పం టౌన్ బ్యాంక్ లో కూడా వడ్డీ ఇవ్వాలని చెప్పడం.ఇలాంటి ఆంక్షలు పెట్టడం వాళ్ళ మరియు 2020 సంవత్సరం లో జరిగిన అవకతవకలు వలన బ్యాంక్ లాస్ లో ఉన్నింది.28.02.2025 తేదీన రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా వారి నుండి వచ్చిన సమాచారం ప్రకారం కుప్పం టౌన్ బ్యాంక్ మీద పెట్టిన ఆంక్షలను పూర్తిగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. కావున ఇకమీద కుప్పం కో ఆపరేటివ్ బ్యాంక్ లో యధావిధిగా మోర్టగేజ్ లోన్, గోల్డ్ లోన్, హెూసింగ్ లోన్స్ ఇవ్వడం జరుగుతుందని ప్రతికాముకంగా తెలియజేస్తున్నాం. ఏదైతే షేర్ హెూల్డర్స్ కి ఇవ్వాల్సిన డివిడెండ్ ఉందొ అది కూడా ఈ మార్చ్ 2025 తర్వాత ఇస్తామని తెలియచేస్తున్నాం. కుప్పం టౌన్ బ్యాంకు లో గతంలో ఉన్న మొండి బకాయిలను దాదాపు 3 కోట్లు వాసులు చేయడం జరిగింది... మరియు గతంలో పెండింగ్ ఉన్న ఇన్కమ్ టాక్స్ కేసులు అన్ని కూడా బ్యాంకు కి శానుకూలంగా తీర్పు రావడం జరుగుతుంది. వచ్చే మార్చ్ 2026 నాటికి కుప్పం టౌన్ బ్యాంక్ ని లాభాలబాటలోకి తెస్తామని ఆశిస్తున్నాం. కావున దయచేసి కుప్పం ప్రజలు అందరు సహకరించాలని కోరుకుంటున్నాం.పి ఐ సి చైర్మన్ బ్రహ్మానందరెడ్డి,మేనేజర్ శివకృష్ణ తెలియజేశారు.

## ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో ....
## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి పండుగ కార్యక్రమం

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 01:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు అనగా 1తేదిన కుప్పం మున్సిపాలిటీ మోడల్ కాలనీ లో లబ్ధిదారులకి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం మరియు మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కౌన్సిలర్ వేలు, యూనిట్ ఇన్చార్జ్ నబి,అల్లా బకాష్,గని నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .



### టెన్త్ ఇంటర్ డిప్లమో లేదా ఏద్కెనా డిగ్రీ చేసి ఉద్యోగం కోసం.....
## ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు శుభవార్త

**1M1B MINI JOB MELA**

| Sl.No | Company | Location | Job Summary | Education Required | Salary | Gender | Number of Positions |
|---|---|---|---|---|---|---|---|
| 1 | BFSI Sales – Credit Card Sales | Karnataka, Kerala, Tamil Nadu, Andhra Pradesh, Telangana | Responsible for promoting and offering credit card services at banks, malls, retail showrooms, and petrol pumps. | Minimum 12th pass or any degree/diploma | ₹14,000 - ₹25,000 (State-wise variation) | M/F | 100 |
| 2 | Manufacturing – Machine Maintenance | Perambalur (Tamil Nadu) | Responsible for machine maintenance and operations in a manufacturing setting. | ITI (Mechanical, Fitter, Turner, MMV, Welder, Machinist) | ₹19,251 CTC (₹15,066 take-home + Attendance Bonus) | M | 275 (125 for mechanical, 150 for electrical) |
| 3 | Manufacturing – Cable Assembly Operator | Bangalore | Assembling, soldering, crimping, molding, testing, labeling, and packing of cable assemblies. | 10th, 12th, ITI, Diploma, or Graduation in any trade | ₹15,000 - ₹16,000 take-home | M/F | 70 |
| 4 | Manufacturing – EMS Operator | Narasapura Industrial Area | Work in electronic manufacturing services (EMS), handling telecom & IT products. | 10th, 12th, Diploma, or BA/B.Com/BBA/BBM/BSc/BCA | ₹18,950 CTC (₹14,300 take-home + Attendance Bonus) | M/F | 50 |
| 5 | Retail Sales Associate (Wholesale/Retail Sales) | Andhra Pradesh, Telangana, Karnataka, Tamil Nadu | Responsible for retail sales and distributor management in the FMCG and construction material sector. | Minimum 10+2 pass, graduates preferred | ₹18,000 - ₹25,000 + Incentives | M/F | 30 |
| 6 | Sales Promoter – Long Arm Sales | Karnataka, Kerala, Tamil Nadu, Andhra Pradesh, Telangana | Responsible for secondary sales, revenue generation, and customer acquisition. | Any undergraduate or MBA preferred | ₹18,000 - ₹30,000 take-home | M/F | 40 |
| 7 | Building Materials Sales | Hyderabad, Kadapa, Kerala, Chennai | Handling B2B sales of building materials in assigned territories. | Any undergraduate, MBA preferred | ₹18,000 - ₹25,000 take-home | M | 15 |
| 8 | Telecom Sales – B2B & Enterprise Sales | Karnataka, Kerala, Tamil Nadu, Andhra Pradesh, Telangana | Managing enterprise sales, team leadership, and channel distribution in telecom. | Any graduate, 2-10 years of experience required (varies by role) | ₹25,000 - ₹60,000 take-home | M/F | 120 |
| 9 | Education Sales – Business Development | Hyderabad, Telangana | Handling training sector business development (B2B/B2C), sales expansion, and partnership building. | Graduation, experience in training/ed-tech preferred | ₹5L - ₹10L per annum | M/F | 6 |
| 10 | Data Labeller – ITES (Work from Home & Pune) | Pune & Remote | Validating, labeling, and annotating videos/images for AI projects. | Engineers with 0-1 year experience | ₹2.39LPA (₹19,995 per month + ₹1,500 internet allowance) | M/F | 10 |

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 01: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోద్బలంతో 1M1B గ్రీన్ స్కిల్స్ రెడీనెస్ సెంటర్ ద్వారా టెన్త్ ఇంటర్ డిప్లమో లేదా ఏద్కెనా డిగ్రీ చదివిన నిరుద్యోగులకు 500 కు పైగా ఉద్యోగ అవకాశాలు కలవు.


దీని కొరకై 1M1B గ్రీన్ స్కిల్స్ రెడీనెస్ సెంటర్ ద్రవిడి యూనివర్సిటీ కుప్పం నందు 03 మార్చ్ మరియు 04 మార్చ్ రెండు రోజులు ప్రి ప్లేస్మెంట్ ట్రైనింగ్ నిర్వహించ బడును.

ఈ ప్రీ ప్లేస్మెంట్ ట్రైనింగ్ నందు ఏమి నేర్పుతారు ?

- %Resume% తయారు చేయడం..
- డాక్యుమెంటేషన్ చేయడం
- మాక్ ఇంటర్వ్యూ
- సాఫ్ట్ స్కిల్స్
- ప్రొఫెషనల్ గ్రూమింగ్

ఎక్కడ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి?

03-03-2025 మరియు 04-03-2025 1M1B గ్రీన్ స్కిల్స్ రెడీనెస్ సెంటర్ ద్రవిడియన్ యూనివర్సిటీ కుప్పం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.దీనిలో పాల్గొన్న వారికి మాత్రమే 11 వ తేదీన జాబ్ మేళా లో పాల్గొనే అవకాశం వస్తుంది, మార్చ్ 11 2025 న మిని జాబ్ మేళా నిర్వహించ బడును కాబట్టి ఇంతవరకు రిజిస్ట్రేషన్ చేసుకోని టెన్త్ , ఇంటర్, డిప్లమో లేదా ఏద్కెనా డిగ్రీ గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాన్ని పొందుటకు మార్గా న్ని సుగమం చేసుకున ప్రాజెక్ట్ డైరెక్టర్ కడ పిడి వికాస్ మరమ్మత్ తెలియజేశారు.



### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్లను...
## ప్రశంసించిన సీఎం చంద్రబాబు



చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 01: చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో పనిచేయాలని టిడిపి శ్రేణులకు సీఎం పిలుపునిచ్చారు.శనివారం గంగాధర నెల్లూరు జరిగిన ప్రజా వేదికలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.., చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు సేవలను ప్రత్యేకంగా కొనియా డారు.చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఉన్నతమైన ఉద్యోగంలో ఉంటూ నిష్పక్ష పాతంగా ప్రజా సేవ చేయాలన్న సంకల్పం తో ముందుకు రావడం గొప్ప విషయమ న్నారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన ఆయనలో ఉందని, ఈ ప్రాంతాన్ని అభి వృద్ధి చేయాలన్న పట్టుదల కలిగిన వ్యక్తి చిత్తూరు ఎంపీ అని, సీఎం చంద్రబాబు అభినందించారు.ఆయన అందిస్తున్న సేవలను జీడి నెల్లూరు నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని , ఇదే స్ఫూర్తితో మిగతావారు కూడా పనిచేయా లని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలియజేశారు.

### కుప్పం పురపాలక సంఘం ముస్లిం సోదరులకు
## రంజాన్ నెలవంక శుభాకాంక్షలు
## తెలిపిన కమిషనర్ శ్రీనివాసరావు



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 01: కుప్పం పురపాలక సంఘంలో అన్ని మసీదుల నందు రేపటినుండి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తామని మరియు ఎక్కడ వాటర్ మరియు శానిటేషన్ సమస్య రాకుండా చూసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు రేపటినుండి ముస్లిం సోదరులకు రంజాన్ నెలవంక మొదలైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మసీదుల యందు శానిటేషన్ మరియు వాటర్ సమస్య ఉంటే తమ దృష్టికి ఫోన్ కాల్ ద్వారా గాని ప్రత్యక్షంగా గాని తీసుకురావాలని కమిషనర్ తెలియజేశారు.

### సీఎం చంద్రబాబుకు జీడీ నెల్లూరులో...
## స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ



చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 01: చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేసేందుకు జీడి నెల్లూరుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, జీడి నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఘన స్వాగతం పలికారు.

## గుంటూరు, కృష్ణా...
## ఇప్పుడు చిత్తూరు

తిరుపతి : ఆంధ్రప్రదేశ్ లో వరస అరెస్ట్ లు వైసీపీ నేతలను భయపెడుతున్నాయి. ఇప్పటికే అనేక మంది అరెస్టయ్యారు. కొందరు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. మరికొందరు ఇంకా జైలులోనే రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఇప్పటికే మాచర్లమాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ లు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. తర్వాత కొన్ని రోజుల క్రితం గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తాజాగా సినీ నటుడు పోసాని కృష్ణమురళికి రైల్వే కోడూరు కోర్టు పధ్నాలుగు రోజులు రిమాండ్ విధించింది. దీంతో పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై వైసీపీలో జోరుగా చర్చ జరుగుతుంది.ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన నాటి నుంచి టీడీపీ, జనసేన క్యాడర్ నుంచి ఒకటే డిమాండ్ వినపడుతుంది. తమ అధినేతలను,వారి కుటుంబాలను కించపర్చే విధంగా మాట్లాడిన వారిని ఇంకా ఎందుకు లోపలెయ్యలేదంటూ తెలుగు తమ్ముళ్లు ఆవేశంగా ప్రశ్నిస్తున్నారు. అయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని చంద్రబాబు చెబుతూ వస్తున్నారు. కానీ తొమ్మిది నెలలవుతున్నా తమ అధినేతలను, కుటుంబ సభ్యులను కించపర్చిన వారిని అరెస్ట్ చేయకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అరెస్ట్ చేయాలంటూ నిలదీస్తున్నారు. నిజంగా ఇది అధికారంలో ఉన్న నేతలపై కొంత ఒత్తిడి పెరిగిందనే చెప్పాలి. కానీ ఇప్పుడు పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై పెద్దయెత్తున ఊహాగానాలు చెలరేగుతున్నాయి. మాజీ మంత్రి కొడాలి నాని ఇందులో ఫస్ట్ ప్లేస్ లో ఉన్నారని చెబుతున్నప్పటికీ, ఈసారి మాత్రం చిత్తూరు జిల్లాకు చెందిన ఒక నేతను అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036